www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 9, నవంబర్ 2025 | పేజీలు 4



# దళారులను నమ్మి మోసపోవద్దు

- ఏపీఎం ఎండీ పాషా

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-నవంబర్ 8:

దళారులను నమ్మి మోసపోకూడదని వ్యవసాయ శాఖ ఏపీఎం ఎండీ పాషా, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్ సూచించారు. పెద్దవంగర మండలంలోని బంగారు చెలిమి తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఏ గ్రేడ్ వరికి క్వింటాలకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందని, అదనంగా సన్న రకాలకు క్వింటాలకు రూ.500 బోనస్ అందజేస్తుందని వివరించారు. రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాలకే ధాన్యం విక్రయించాలని సూచించారు. ఈ కేంద్రాల ద్వారా విక్రయం చేసిన రైతులకు చెల్లింపులు సురక్షితంగా, పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు సుధాకర్, సుజాత, వీవో సంధ్యారాణి, వీవో అధ్యక్షురాలు జాటోత్ వినోద, బుక్ కీపర్ ధరావత్ రజిత, కంప్యూటర్ ఆపరేటర్ నూకల అనిల్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ముగిసిన గురుకులాల 11వ జోనల్ క్రీడలు

- విజేతలకు బహుమతులు ప్రధానం
- క్రీడా స్ఫూర్తి చాటుకున్న విద్యార్థులు

(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ మచ్చ శ్రావణ్ రాయపర్తి)-నవంబర్ 08:

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 జోనల్ క్రీడా పోటీలు శనివారం కోలాహలంగా ముగిసాయి. చివరి రోజు క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాయపర్తి పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరితతో పాటు వరంగల్ హనుమకొండ జిల్లాలకు చెందిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. భాగంగా అండర్ 14 అథ్లెటిక్స్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ తొర్రూర్ సంకీర్తన, అండర్17 చందన శ్రీ మడికొండ , అండర్ 19 అశ్విని మహబూబాబాద్ 2 గెలుపొందారు. అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ లో అండర్ 14 తొర్రూర్, అండర్ 17 మడికొండ, అండర్-19 మడికొండ పాఠశాలలు అథ్లెటిక్ ఓరల్ ఛాంపియన్షిప్ అయ్యారు. గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 రాయపర్తి,అండర్ 17 పరకాల అండర్ 19 రాయపర్తి గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచారు. గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్‌గా అండర్ 17 మడికొండ అండర్ 19 రాయపర్తి పాఠశాలలు విజేతలుగా నిలిచారు. అథ్లెటిక్ అండ్ గేమ్స్ అండర్ 14,17 అండ్ 19 ఓరల్ ఛాంపియన్షిప్ రాయపర్తి గెలుపొందింది. కోకో కబడ్డీ చెస్ క్యారమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.సరితా మిగతా 2లో..



# బీఆర్ఎస్ గెలిస్తే అరాచకమే

- అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి
- జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలి
- గత ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గాన్ని వేధించిన ఘటనలు మరిచిపోలేదు
- టీడీపీ శ్రేణులు ఆత్మగౌరవంతో ఓటేయాలి
- ప్రచారంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2



# ఊరంతా నాటుకోడి కూరే

- 2వేల నాటు కోళ్లను వ్యానులో తెచ్చి రోడ్డుపై వదిలేసిన ఓ పెంపకందారుడు
- ఎగబడి దొరికినన్ని పట్టుకుపోయిన జనం
- హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఘటన

ఎల్కతుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబరు 8: నాటుకోడి! ఫారమ్‌కోడి కన్నా రుచి.. పోషకాలూ మెండు! ధరా ఎక్కువే!! ఇలాంటి నాటుకోళ్లు పదో, ఇరవయ్యో కాదు.. ఏకంగా ఓ రెండువేల కోళ్లను రాత్రిపూట వ్యానులో తెచ్చి గుట్టుచప్పుడు కాకుండా రోడ్డు మీద వదిలేసి వెళ్లిపోయాడో గుర్తుతెలియని పెంపకందారుడు! హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ముల్కనూర్ వెళ్లే రహదారిలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిందీ ఘటన. శనివారం ఉదయం చేలు, చెలకల్లో కోళ్లు కనిపించడంతో ఎల్కతుర్తి, ఇందిరానగర్ గ్రామస్థులు, ఆ దారి వెంట వచ్చీపోయే జనం వాటిని పట్టుకునేందుకు పోటీపడ్డారు. చేలు, పొదల్లోకి పరుగులు తీస్తూ దొరికినన్ని కోళ్లను చంకల్లో పెట్టుకొని.. చేతుల్లో, సంచీల్లో పట్టుకొని వెళ్లిపోయారు. ఫలితంగా శనివారం ఆ చుట్టుపక్కల ఊళ్లలో కోడికూర వాసన గుప్పుమంది. ఆ నాటుకోళ్ల సైజు కాస్త చిన్నగా ఉన్నా కండపుష్టితో నిగనిగలాడుతూ పైకి ఆరోగ్యంగానే కనిపించాయి. మరి.. ఎందు కలా వదిలేసినట్లు? అనే అనుమానాలూ జనాలకు వచ్చాయి. పక్కాగా ఆ కుక్కటాలకు ఏదైనా వైరస్ సోకి ఉండే ఉంటుంద నే వదంతులూ వ్యా పించాయి. ఎల్కతుర్తి ఎస్సై అకినేపల్లి ప్రవీణ్‌కుమార్ కొన్ని కోళ్లను ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల్లో ఆ కోళ్లకు ఎలాంటి వైరస్ సోకలేదని వైద్యులు నిర్ధారించారు. కోళ్లలో ఎదుగుదల లేకపోవడం, వాటికి దాణా వేసే స్థోమత లేక వదిలేసి ఉంటారని పలువురు చర్చించుకుంటున్నారు. కోడిని రూ.50 చొప్పున అమ్మినా మస్తు పైసలొచ్చేవికదా? ఎందుకిలా చేసి ఉంటాడు ఆ పెంపకందారుడు?అని జనాలు చర్చించుకుంటున్నారు. అన్నట్టు.. శనివారం సాయంత్రం వరకు కూడా ముల్కనూరు సమీపంలోని చేలల్లో కొన్ని కోళ్లు కనిపించాయి.

## వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర పండుగగా కోటి దీపోత్సవం

- జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రానికి లేఖ రాస్తా
- సతీ సమేతంగా కోటి దీపోత్సవానికి హాజరైన సీఎం దంపతులు

కవాడిగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబరు 8: కార్తీక మాసంలో జరిగే కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర పండుగగా, అధికారిక ఉత్స వంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియంలో భక్తి టీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవానికి సతీ సమేతంగా హాజరైన ఆయన కోటి దీపోత్సవాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాదనలు పంపిస్తే జాతీయ గుర్తింపు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఇదే వేదికపై కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ శుక్రవారం చెప్పడంతో రేవంత్ ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. తన పుట్టిన రోజును నాలుగు కోట్ల ప్రజలకు వేదికగా నిలిచే కోటి దీపోత్సవ కార్యక్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని రేవంత్ చెప్పారు.





# ఉత్సాహంగా ముగిసిన గురుకులాల 11వ జోనల్ క్రీడలు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఎంతో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు పాల్గొన్నారు క్రీడా పోటీలను నిర్వహించామని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఎంతో గొప్పగా క్రీడలను ఆడాలని తెలిపారు.ఈ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడా పోటీల పర్యవేక్షణలో భాగంగా జెడ్ ఓ విద్యా రాణి  కీలక పాత్ర వహించారు.



# బీఆర్ఎస్ గెలిస్తే మళ్లీ అరాచకమే

- అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి
- జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలి
- గత ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గాన్ని వేధించిన ఘటనలు మరిచిపోలేదు
- టీడీపీ శ్రేణులు ఆత్మగౌరవంతో ఓటేయాలి
- ప్రచారంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వెంగళరావునగర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబరు 8: అవినీతి, అరాచకాలను తట్టుకోలేకనే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో  ప్రజలు బుద్ధి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే మళ్లీ అరాచకం పెచ్చరిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రశాంత మైన హైదరాబాద్ కోసం బీజేపీ,  తరిమికొట్టాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ పరిధిలోని వెంగళరావ్‌నగర్ డివిజన్‌లో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా తుమ్మల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలో చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలని ఓటర్లను కోరారు. హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఓటమి భయంతోనే సామాజిక మాధ్యమాల్లో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేయాలంటూ కమ్మ సంఘాలకు తాను చెప్పినట్లుగా ఫేక్ ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కమ్మ సామాజికవర్గానికి ఎవరేంటో తెలుసని, గత ప్రభుత్వ హయాంలో వేధించిన ఘటనలు మరిచిపోలేదన్నారు. బీఆర్ఎస్ కపట నాటకాలు ఎలా తిప్పికొట్టాలో టీడీపీ శ్రేణులకు బాగా తెలుసని, ఉప ఎన్నికలో ఆత్మగౌరవంతో ఓటేయాలని కోరారు. అపార్ట్‌మెంట్ వాసులు, విద్యావంతులు పోలింగ్ కేంద్రాలకు రావాలని, ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా తీర్పు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఎన్ని కుయుక్తులు చేసినా జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# గజగజ

- రంగారెడ్డి జిల్లా చందన్వెల్లి, తాళ్లపల్లిలో శనివారం 14.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత
- రాష్ట్రంలో రోజురోజుకి పెరుగుతున్న చలి

(రంగారెడ్డి, నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 8

రాష్ట్రంలో చలి ప్రభావం మొదలైంది. చలి, చలిగాలుల తీవ్రత రోజురోజుకి అధికమవుతోంది. శివారు ప్రాంతాల్లో పొగ మంచు ప్రభావం చూపెడుతోంది. ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో చలి రోజురోజుకూ పెరిగిపోతోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు శనివారం ౧౫ డిగ్రీల దిగువకు పడిపోయాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందన్వెల్లి, తాళ్లపల్లిలో శనివారం 14.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలో శనివారం నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ఇదే కావడం గమనార్హం. ఇక, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. పొగ మంచు ప్రభావం అధికంగా ఉండడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు.



# గోపీనాథ్ మృతిపై దర్యాప్తు చేయండి

- రాయదుర్గం  పోలీస్ స్టేషన్‌లో ఆయన తల్లి ఫిర్యాదు

రాయదుర్గం, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబరు 8: తన కుమారుడి మృతిపై దర్యాప్తు చేయాలని.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తల్లి మహానందకుమారి (92) శనివారం రాత్రి రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోపీనాథ్ మృతికి కారణాలపైన, ఆయన పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన వాళ్ల నిర్లక్ష్యంపైన విచారణ జరపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తన కొడుకు మృతి వెనక.. నిర్లక్ష్యం, సరిగ్గా చూసుకోకపోవడంతోపాటు మరింకేదో ఉన్నట్లు అనుమానంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గోపీనాథ్ అనారోగ్యంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్స్‌లో ఈ ఏడాది జూన్ 5న చేరారని.. జూన్ 6న తాను ఆస్పత్రికి వెళ్తే తన కుమారుణ్ని చూడ్డానికి సెక్యూరిటీ సిబ్బంది తనను అనుమతించలేదని, గోపీనాథ్ కుమార్తె దిశిర రాతపూర్వకంగా వారికి ఇచ్చిన ఆదేశాలే ఇందుకు కారణమని ఆమె వాపోయారు. జూన్ 8న గోపీనాథ్ చనిపోయినట్లు ఆస్పత్రి ప్రకటించిందని.. అంతకు ముందే గోపీనాథ్ చనిపోయినప్పటికీ, ఆస్పత్రివర్గాలు ఆలస్యంగా ప్రకటించినట్లు తెలుస్తోందని ఫిర్యాదులో ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజాసేవలో విశేష కృషి చేసిన వేముల వెంకన్న లేని లోటు తీరనిది

**వెంకన్న భౌతిక కాయం స్వగ్రామానికి రానుంది**

**సోమవారం ఉదయం ఉప్పరగూడెంలో అంతిమయాత్ర**

**మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్న అమెరికాలో కన్నుమూత**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 08



మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్న గత బుధవారం అమెరికాలో పరమపదించిన విషయం తెలిసి ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. అక్కడ వైద్య చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన వెంకన్న మరణవార్త తెలియగానే గ్రామంలో దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. ప్రజాసేవలో విశేష కృషి చేసిన వెంకన్న ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారని స్థానికులు గుర్తుచేసుకున్నారు. ఆయన మరణం ప్రజలకు, కాంగ్రెస్ వర్గాలకు తీరని లోటుగా మారిందని పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, అభిమానులు సంతాపం తెలిపారు.

మృతదేహాన్ని అమెరికా నుండి స్వదేశానికి తరలించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చివరి దర్శనార్థం కోసం ఆయన నివాసంలో మృతదేహాన్ని ఉంచనున్నారు. అనంతరం సోమవారం ఉదయం 9 గంటలకు ఉప్పరగూడెం గ్రామంలో అంతిమయాత్ర, దహన సంస్కారాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



## మణిగిల్ల ప్రభుత్వ పాఠశాలకు ఐరన్ బెంచీల ఏర్పాటు

**-ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల సేవా సమితి సభ్యులు.**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



మండల పరిధిలోని మణిగిల్ల ప్రభుత్వ పాఠశాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో ఐరన్ బెంచీలు ఏర్పాటు చేసినట్లు పాఠశాల సేవా సమితి సభ్యులు మద్దిరాల నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా కలిసి పాఠశాల సేవా సమితి తరపున ఇప్పటికే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు మరిన్ని వసతులు కల్పించే ఏర్పాట్లలో భాగంగా ఎమ్మెల్యే మేఘారెడ్డిని పాఠశాల సేవా సమితి సభ్యులు కలిసి విజ్ఞప్తి చేయగా ఆయన స్పందిస్తూ ఐరన్ బెంచీలు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సేవా సమితి తోపాటు గ్రామస్తుల తరపున తాము ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.




## ప్లాస్టిక్ మానవజాతి మనుగడకు పెనుముప్పు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 08

మానవజాతి మనుగడకు పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు.

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ వినియోగం తో అనర్థాలపై చేపట్టిన అవగాహనా ర్యాలీని చేపట్టారు. గ్రామ పరిసరాల్లో ప్లాస్టిక్ ను సేకరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, డాక్టర్ సుజాత లతో కలిసి ప్రిన్సిపాల్ మాట్లాడారు. ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదన్నారు. 50 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధం చిందన్నారు. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం కారణంగా వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయన్నారు. పర్యావరణం దెబ్బతింటోందన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజేందర్ రెడ్డి, షహనాజ్ బేగం, సోమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎస్పై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 08



సామాజిక భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్పై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, పోలీస్ స్టేషన్ పరిసరాల్లో మొత్తం 6 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడిన ఎస్పై ప్రమోద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నేటి సాంకేతిక యుగంలో నేరస్తులు కొత్త పద్ధతుల్లో నేరాలకు పాల్పడుతున్నారని, వాటిని అరికట్టడానికి సీసీ కెమెరాలు అత్యంత సమర్థవంతమైన ఆయుధమని పేర్కొన్నారు. గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాలు, దుకాణాలు, మరియు నివాస గృహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాల నివారణతో పాటు ప్రజల్లో భద్రతా అవగాహన పెరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను సులభంగా గుర్తించి పట్టుకోవచ్చని, కోర్టు విచారణల్లో కూడా ఇవి సాంకేతిక ఆధారాలుగా ఉపయోగపడతాయని వివరించారు.

పిల్లలు, యువత సీసీ కెమెరాల నిఘాలో మరింత క్రమశిక్షణతో ఉండే అవకాశం ఉందని పేర్కొని, సమాజంలో నైతిక విలువలను కాపాడటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సెంటర్ల వద్ద కూడా సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు. గ్రామాల భద్రత కోసం దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ఎస్పై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

**ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 8



పేదలకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ గ్రామానికి చెందిన పదాల రాజశేఖర్ కు ఎమ్మెల్సీ అంజిరెడ్డి చొరవ తో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 24 వేల చెక్ ను శనివారం ఆయన స్వగృహం లో బాధిత కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో తెలంగాణ వికలాంగుల వేదిక నాయకులు

యూసఫ్ గూడ, హైద్రాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 8:



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా.. తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య యాదవ్ ప్రచారం నిర్వహించారు. యూసఫ్ గూడా డివిజన్లో నవీన్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పథకాలు వివరించారు. ఎక్కడికి వెళ్ళినా నవీన్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వికలాంగుల విభాగం గ్రేటర్ అధ్యక్షులు సతీష్. మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షులు వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఐక్య పోరాటాల ద్వారానే పెన్షనర్ల సమస్యల పరిష్కారం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 08

ఐక్య పోరాటాల ద్వారానే పెన్షనర్ల సమస్యలు పరిష్కారమవుతాయని టాప్రా (టీఏపీఆర్ పీఏ) రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాణి సీతారాం అన్నారు.

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్ పీఏ) ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సంఘ మండల అధ్యక్షులు పందిరి రాజయ్య ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటాచారి లతో కలిసి సీతారాం కీలకోపన్యాసం చేశారు. 2024 మార్చి నుంచి పెన్షనర్లకు రావాల్సిన 5 డీఏలు, బెనిఫిట్ లు అందించకపోవడం దారు-ణమన్నారు. అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న పెన్షనర్లకు మెడికల్ బిల్లులు ఏళ్లుగా పెండింగ్ లో ఉంచారని, హెల్త్ కార్డు ద్వారా నగదు రహిత వైద్యం సైతం అందజేయకపోవడం సరికాదన్నారు. కేవలం మొదటి తేదీన పెన్షన్ మొత్తం అందించడం తప్ప మరే హామీని ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. స్పెషల్ టీచర్ సర్వీస్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు అందించి పెన్షనరీ బెనిఫిట్ లను అమలు చేయాలన్నారు. ఏరియర్స్ చెల్లించడంలో విపరీత జాప్యం వల్ల కొందరు విశ్రాంత ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 16న మహబూబాబాద్ లో జిల్లా మహాసభ, డిసెంబర్ 29, 30 తేదీల్లో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభల్లో పెన్షనర్ల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి కాయిత వీరయ్య, కోశాధికారి తుమ్మ నాగేశ్వర్, జిల్లా నాయకులు బంధు నారాయణ, శంకరయ్య, భిక్షాజీ , కమలమ్మ, చంద్రప్రకాష్ మనోహర్ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 08



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పెద్దవంగర మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు.

ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాకేంద్రిత పాలన కొనసాగుతోందని అన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగుల సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శమని తెలిపారు. ముఖ్యంగా ప్రజల ఇంటి వద్దకే సన్న బియ్యం అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో సాగుతున్న ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, మండల సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, తోటకూరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, యువ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, చిలుక సంపత్, పోచంపల్లి మాజీ ఎంపీటీసీ సోమన్న, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, సోమ నర్సయ్య, పంతులు నాయక్, రవి, కందుల యాకయ్య, జాటోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సదాశివపేట, మొయినాబాద్

# లేక్ డిస్టిక్ వారి దాతృత్వం

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 8



సదాశివపేట పట్టణంలో సేవా దృక్పథంతో , తక్కువ ఫీజ్ తో భారతీయ సంస్కృతి ఆధారంగా విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రోటరీ క్లబ్ సదాశివపేట, మొహీనాబాద్ డిస్టిక్ రోటరీ క్లబ్ సభ్యులు మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థులు, పాఠశాల కమిటీ. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభుగుప్త మాట్లాడుతూ ఈ నూతన అంతస్తును రోటరీ క్లబ్ తరపున దాదాపు 50 లక్షల రూపాయలతో వ్యయం తో నిర్మించి పాఠశాలకు అందిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా రోటరీ క్లబ్ తరఫున సదాశివపేటలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేశామని ఇకముందు కూడా సదాశివపేట పట్టణ ప్రజల కోసం ఏటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అభివృద్ధి కోసం మరియు నిర్మాణంలో తమ వంతుగా పాఠశాల పూర్వ విద్యార్థులుగా అందించడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాఠశాల పూర్వ విద్యార్థి పిల్లోడి విశ్వనాథం తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో రోటరీ క్లబ్ సదాశివపేట అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్తా, కార్యదర్శి బుస అశోక్ , కోశాధికారి ముద్ర వేణు, సహాయ కార్యదర్శి మఠం రాచన్న స్వామి, సర్వీస్ డైరెక్టర్స్ దిడ్డికే వినోద్, డాక్టర్ మామిడి చంద్రశేఖర్ , డాక్టర్ రామకృష్ణ రెడ్డి , చంద్రికి రవీందర్ , శరత్ చంద్ర, పాఠశాల పూర్వ విద్యార్థి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథ%శీ%, మాజీ కౌన్సిలర్ కంది ఇంద్రమోహన్ గౌడ్, వాసర చెట్ల పరమేశ్వర్ , కటకం కిరణ్, సంగమేశ్వర్, పాఠశాల కార్యదర్శి తంగడపల్లి లక్ష్మణ్ , ఉల్లిగడ్డల నాగు, గందిగే రాజు, ప్రధాన ఆచాజి సంగమేష్, పాల్గొన్నారు.

# రాయపర్తిలో ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి 57వ జన్మదిన వేడుకలు

**మండల ఉపాధ్యక్షుడు సమయ్య నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు**

రాయపర్తి: స్థానిక రిపోర్టర్ మచ్చ శ్రావణ్ నవంబర్ 08



తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన మహోత్సవ వేడుకలను రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, మండల ఉపాధ్యక్షుడు భూక్య సమయ్య నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం కేక్ తినిపించుకుంటూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, మరింత శక్తివంతంగా రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు ఆనంతరం రామలింగేశ్వరస్వామి దేవాలయం కొత్త రాయపర్తిలో సీఎం రేవంత్ రెడ్డి తన జీవితంలో నిరంతర విజయాలు సాధిస్తూ, ఆయురా రోగ్యాలతో ఉండాలని,ప్రత్యేక పూజలు చేయడం జరిగింది,అభివృద్ధి సంక్షేమాలతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం రేవంత్ వందేళ్ల వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,మరియు మండల ముఖ్య నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.